సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడొచ్చు

- జిల్లా వైద్యాధికారి వెంకటరమణ
- సైనిక్‌స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన

సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో

ఖానాపురం, జూలై 28: గుండెపోటుకు గురైన వారికి వెంటనే సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడొచ్చని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ఆదివారం అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్ విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేసే విధానం, అదేవిధంగా వాయు మార్గం, శ్వాస ప్రసరణ, షాక్ డిపిబ్రిలేషన్ వంటి విధానాలను వివరించారు. సీపీఆర్‌పై వైద్యులే కాకుండా ప్రతి పౌరుడు అవగాహన పెంపొందించుకోవాలని డాక్టర్ వెంకటరమణ సూచించారు. గుండె జబ్బుల బారిన పడకుండా ఉండాలంటే సరైన జీవన విధానం అలవర్చుకోవాలన్నారు. నిత్యం వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్, ప్రోగ్రామింగ్ ఆఫీసర్ గోపాల్, డాక్టర్ అరుణ్‌కుమార్, జ్యోతి, సైనిక్‌స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్, డైరెక్టర్ శ్రీనివాసరావు, సాయిలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

వరంగల్ చౌరస్తా, జూలై 28: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కోరింది. ఓంకార్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఉద్యమ నాయకుడు సోమ రామ్మూర్తి మాట్లాడారు. ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి సీతక్క ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. అర్హులైన ఉద్యమకారులు, కళాకారులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. అనంతరం గద్దర్, ఉర్దూ పత్రిక ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. చుండూరు అమరవీరుల 33వ వర్ధంతి సంస్మరణ సభ ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గోధుమల కుమార స్వామి, నాయకులు, కార్యకర్తలు, వేదిక ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ బోనాలు

కాశీబుగ్గ, జూలై 28: కాశీబుగ్గలోని వివేకానందపురి వీధిలో అషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం మైసమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని మైసమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకునారు. శ్రీవివేకానంద మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాములమ్మ, శాంతమ్మ, గజ్జెల విజయ, గుల్లపెల్లి భాగ్యలక్ష్మి, చందనాల రమ, మొగిలిచర్ల జ్యోతి, సిద్దోజు భాగ్యలక్ష్మి, డాక్టర్ మహిత, బాకం హరిశంకర్, శ్రీనివాస్, వీరేశ్‌బాబు, స్వాతి, జయ, నాగమల్ల లలిత పాల్గొన్నారు.

మైసమ్మకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులపై చర్చించాలి

నెక్కొండ, జూలై 28: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారులపై చర్చించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు కొత్త సంపత్‌రెడ్డి డిమాండ్ చేశారు. నెక్కొండలో ఆదివారం జరిగిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ఉద్యమకారులు ఆర్థికంగా నష్టపోవడంతోపాటు ఇప్పటికీ కేసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం పెన్షన్ ప్రకటించాలని, గుర్తింపుకార్డులు, హెల్త్‌కార్డులు అందించాలని, ప్రయాణ రాయితీలు, 250 గజాల ఇంటిస్థలం అందించాలన్నారు. సమావేశంలో ఉద్యమకారులు డాక్టర్ అల్లియాదగిరి, ముడుసు కొమ్మాలు, మెండె కుమారస్వామి, పరకాల భిక్షపతి, బండారి సారయ్య, మెండె నర్సయ్య, చాడ అనితా రెడ్డి, చాడ సరితారెడ్డి, అల్లి ఉమాదేవి, మాదాసు యాకయ్య, కత్తుల సదానందం, రాచకొండ యాదగిరి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

WANTED

jobs Apply Now!

★ Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.
NTW-314856

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

మరమ్మతుకు నోచని ఆకేరు చెక్‌డ్యామ్

- వృథాగా పోతున్న వరదనీరు
- ఆందోళనలో రైతులు

చెక్‌డ్యామ్ నుంచి వృథాగా పోతున్న వరదనీరు

వర్ధన్నపేట, జూలై 28: చెక్‌డ్యామ్ మరమ్మతుకు నోచుకోక వర్షపు నీరంతా వృథాగా వెళ్లిపోతున్నది. వర్ధన్నపేట సమీపంలోని ఆకేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్ గతేడాది కోతకు గురైంది. గత వేసవిలో మరమ్మతు చేయించాలని రైతులు కోరినా పాలకులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో ప్రస్తుతం కరుస్తున్న వర్షాలకు వాగు నుంచి ప్రవహిస్తున్న నీరు చెక్‌డ్యామ్‌లో నిల్వకుండా వృథాగా వెళ్లిపోతున్నది. వర్ధన్నపేట-ఇల్లంద గ్రామాల మధ్య ఉన్న ఈ చెక్‌డ్యామ్‌లో నీరు నిల్వ ఉంటే భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావుల్లోకి నీరు వస్తుంది. తద్వారా వాగు సమీపంలోని పంట పొలాలకు సమృద్ధిగా సాగునీరు లభించేది. కానీ, చెక్‌డ్యామ్‌కు మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల నీరంతా వృథాగా పోతున్నదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు చెక్‌డ్యామ్‌ను పరిశీలించారు. మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. కానీ, వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వాగులోకి వస్తున్న వరదనీరు చెక్‌డ్యామ్ నుంచి బయటకు వృథాగా పోతున్నదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెక్‌డ్యామ్‌కు మరమ్మతులు చేయించి ఉంటే ఈ ఏడాది చెక్‌డ్యామ్‌లో నీరు ఉండేదని రైతులు అంటునారు. పరిస్థితి ఇలాగే ఉంటే వచ్చే వేసవిలో వర్ధన్నపేట, ఇల్లంద గ్రామాలకు తాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం పొంచి ఉందని వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించాలని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పందులతో పరేషాన్

- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం

రోడ్డుపై నిర్వాహకులు పెట్టిన దాణా మేస్తున్న పందులు

కాశీబుగ్గ, జూలై 28: అసలే వర్షాకాలం.. ఆపై సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్న ప్రజలు పందులతో పరేషాన్ అవుతున్నారు. గ్రేటర్ వరంగల్‌లోని 3వ డివిజన్ పైడిపల్లిలో పందుల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. కొందరు జనావాసాల మధ్యే పందుల పెంపకం చేపట్టారు. దీంతో దుర్వాసన వెదజల్లుతున్నదని, దోమల బెడద రోజురోజుకూ తీవ్రమవుతున్నదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పందులకు దాణాను సైతం రోడ్లపై పెడుతుండడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని వాపోతున్నారు. జీడబ్ల్యూఎంసీ అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పాఠశాల పక్కనే పందుల ఫాం

నల్లబెల్లి: మండలంలోని రేలకుంటలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో పందుల ఫాం ఏర్పాటు చేశారని స్థానికులు వాపోతున్నారు. ఈ ఫాంకు 30 అడుగుల దూరంలోనే ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పందుల ఫాం నుంచి వెదజల్లే వాసన భరించలేకపోతున్నామని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నల్లబెల్లి ఆర్ఐ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా.. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

అధ్వానంగా తహసీల్దార్ కార్యాలయం

- తడిసి ముద్దవుతున్న భవన సముదాయం
- బురదమయంగా కార్యాలయ ఆవరణ

శిథిలావస్థకు చేరిన వరంగల్ తహసీల్దార్ కార్యాలయ భవనం
పెచ్చులూడిన లోపలి భాగం

పోచమ్మమైదాన్, జూలై 28: వరంగల్ తహసీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. ఇటీవల కురిసిన వర్షాలకు భవన సముదాయం తడిసి ముద్దయింది. వరంగల్‌లో తహసీల్దార్ కార్యాలయాన్ని 1997 ఆగస్టు 23న ప్రారంభించారు. మూడు దశాబ్దాల క్రితం డంగ్ సున్నంతో నిర్మించిన ఈ భవనం పైభాగం పెచ్చులు ఊడుతున్నాయి. ఏటా వర్షాకాలంలో భవనం తడిసిపోవడంతో పలుచోట్ల వాసాలు కిందపడే దుస్థితి నెలకొంది. ఆవరణ మొత్తంగా వర్షపు నీటితో బురదమయంగా మారింది. ఎవరు ఎక్కడ జారిపడుతారో తెలియని పరిస్థితి. ఇక రేకుల్లో ఏర్పాటు చేసిన గిర్దావరి గది వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ అధ్వానంగా మారింది. మరోవైపు కార్యాలయం ఎదురుగా ఉన్న రెండు పెద్ద చెట్లు ప్రమాదకరంగా కూలిపోయే స్థితిలో ఉన్నాయి. కార్యాలయ భవనానికి తరచూ మరమ్మతులు చేస్తున్నా డంగ్ సున్నంతో నిర్మించినందున ఫలితం లేకుండా పోతున్నదని అధికారులు, సిబ్బంది అంటున్నారు. కాగా, గతేడాది భవన దుస్థితిని గుర్తించిన జిల్లా ఉన్నతాధికారులు అద్దె భవనంలోకి తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చాలని దేశాయిపేట, శ్రీనివాసకాలనీ, ఆటోనగర్‌లో ప్రయత్నించారు. అలాగే, దేశాయిపేటలో ఓ ప్రభుత్వ వసతి గృహాన్ని పరిశీలించినా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రమాదాలు జరుగక ముందే నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు, సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

సంగెం/గీసుగొండ, జూలై 28: సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులందరికీ అందిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం మండలంలోని 56 మంది లబ్ధిదారులకు రూ. 18,51,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల కాట్రపల్లిలో ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రమాదశాత్తు పడి మృతిచెందిన చింతిరెడ్డి తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులకు రూ.2.20లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీడీవో కాసర్ల రవీందర్, నాయకులు మాధవరెడ్డి, మెట్టుపెల్లి రమేశ్, ఏపీఆర్, ఇండ్ల రవీందర్, గూడ సంపత్‌రెడ్డి, మడత కేశవులు పాల్గొన్నారు. అలాగే, రేవూరి గ్రేటర్ 15,16వ డివిజన్‌లోని 18 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్, కొమురారెడ్డి, వీరగోని రాజ్‌కుమార్, ఆకుల రుద్రప్రసాద్, రమేశ్, వెంకటేశ్వర్లు, కొమురారెడ్డి, నాగరాజు, గోదాసి చిన్న, సంతోష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అన్నపూర్ణ పరపతి సంఘం వార్షికోత్సవం

ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

కరీమాబాద్, జూలై 28: అన్నపూర్ణ పరపతి సంఘం 47వ వార్షిక, 23వ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం ఏకశిలానగర్‌లోని సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిట్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధి చెందిందన్నారు. సంఘం ఆధ్వర్యంలో దేశ, విదేశీ విహార యాత్రలు చేశామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిట్ల సుధాకర్, ఉపాధ్యక్షులుగా వలుస రాయమల్లు, కత్తి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా బండి కోటేశ్వర్ రావు, సహాయ కార్యదర్శిగా తోట చందర్, కోశాధికారిగా యెనబోతు సాంబయ్య, సహాయ కోశాధికారిగా వాసం రమేశ్, ఆర్గనైజర్లుగా మాచన శ్రీధర్, బత్తిని వీరభద్రయ్య, పెంచాల నర్సయ్య, ముఖ్య సలహాదారులుగా బండి నర్సింహరాములు ఎన్నికయ్యారు.

'హమాలీలకు కూలి రేట్లు పెంచాలి'

నర్సంపేట, జూలై 28: హమాలీలకు కూలి రేట్లు పెంచాలని సివిల్ సప్లయ్ హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ 2023తో ఒప్పందం ముగిసిందన్నారు. యూనియన్ నాయకులు, అధికారులు రెండేళ్లకోసారి అగ్రిమెంటు చేసుకోవాల్సి ఉందని గుర్తుచేశారు. ఈ నెల 31న హైదరాబాద్‌లో జరుగనున్న ధర్నాకు హమాలీలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, మహేందర్, రవి, రాజు, మహేందర్, కిశోర్, సతీశ్ పాల్గొన్నారు.

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

నర్సంపేట రూరల్, జూలై 28: నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని యోగా గురువు డాక్టర్ రాము బాపూజీ అన్నారు. మహేశ్వరంలోపి శివానీ హైస్కూల్‌లో శ్రీపరివార్ 21 రోజుల యోగా సాధన శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. నర్సంపేట, భూపాలపల్లి, హనుమకొండ, పాలకుర్తి ప్రాంతాలకు చెందిన సుమారు 45 మంది యోగా సాధకులు ఈ శిబిరానికి హాజరయ్యారు.

పేద విద్యార్థి చదువుకు ఆర్థికసాయం

గీసుగొండ, జూలై 28: తల్లిదండ్రులు లేని అనాథ, పేద విద్యార్థి అయిన కొముర సాత్విక చదువుకు మండలకేంద్రానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ భరోసా ఇచ్చారు. ఆదివారం లక్ష్మీనారాయణ దంపతులు సాత్వికకు రూ.50వేల నగదు అందించారు. హైదరాబాద్‌లోని వర్ధమాన్ కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్న సాత్విక హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నది. విషయం తెలుసుకున్న లక్ష్మీనారాయణ మానవతా దృక్పథంతో ఏడాదికయ్యే హాస్టల్ ఫీజు అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. నడిచేదెలా?

నర్సంపేట, జూలై 28: పట్టణంలోని పలు కాలనీల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ బురదమయంగా మారి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బాలాజీనగర్ కాలనీలో రోడ్డంతా చిత్తడిగా మారింది. దీంతో బయటకు వెళ్లాలంటేనే స్థానికులు జంకుతున్నారు. రోడ్లపై గుంతలు పడి వర్షపునీరు నిలుస్తున్నది. మురుగు కాల్వల్లో నీరు చేసి ఈగలు, దోమలు వృద్ధి చెందడంతోపాటు దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధ్వానంగా మారిన బాలాజీనగర్ కాలనీ అంతర్గత రోడ్డు


వర్ధన్నపేట సమీపంలో హైవేపై ఏర్పడిన గుంతలు

వాహనదారులూ.. జాగ్రత్త

వర్ధన్నపేట, జూలై 28: నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే 563 జాతీయ రహదారి గుంతలమయంగా మారింది. వరంగల్-ఖమ్మం హైవేలో గుంతలు ఏర్పడడం వల్ల లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. వెంటనే ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేయించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

తండాల్లో రోడ్లు అధ్వానం

బురదమయంగా తండా రోడ్డు

చెన్నారావుపేట, జూలై 28: మండలంలోని తండాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. కల్‌నాయక్‌తండా, అక్కల్‌చెడ, ఉప్పరపల్లి, ఎల్లాయగూడెంలో దారులన్నీ చిరుజల్లులకే చిత్తడిగా మారుతున్నాయని తండాల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నడవడానికే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడుతున్నది. అలాగే, ఇండ్ల చుట్టూ నీరు చేసి దుర్గంధం వెదజల్లడంతోపాటు దోమలు, క్రిమికీటకాల బెడద ఎక్కువగా ఉంటున్నదని వాపోతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, రోడ్లను బాగు చేసి పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట/కాశీబుగ్గ/వర్ధన్నపేట, జూలై 28: నర్సంపేటలో 40 ఏళ్ల క్రితం ఇంటర్ పూర్తి చేసి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1982-84లో నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులంతా ఒకచోట చేరి సందడి చేశారు. గత స్మృతులను నెమరువేసుకున్నారు. అలాగే, గ్రేటర్ వరంగల్ కాశీబుగ్గ ప్రాంతంలోని ప్రభుత్వ నరేంద్రనగర్ (గుడిబడి) హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1995-96 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు 28 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరి నొకరు ఆప్యాయంగా పలుకరించుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు పురుషోత్తమాచార్యులు, డాక్టర్ చిందం రవీందర్, డాక్టర్ మస్నా వెంకటేశ్వర్లు, మామిడి రమేశ్, కరుణ, సంజయ్ కుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు క్యాతం రవీందర్, కోట సతీశ్, హరిప్రసాద్, రఫీక్, శ్రీకాంత్, స్వరూప, ప్రతాప్, విజయ్ పాల్గొన్నారు. అంతేకాకుండా వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. గత స్మృతులను నెమరువేసుకొని, యోగక్షేమాలు తెలుసుకున్న అనంతరం విద్యా బుద్ధులు చెప్పిన గురువులను సత్కరించారు.

కుటుంబ సభ్యుల సమ్మేళనం

కరీమాబాద్: రోజూ మైదానంలో కలిసిమెలిసి యోగా చేసుకునే రంగశాయిపేట వాగ్బాట యోగా అండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉర్సు బైపాస్ రోడ్డులోని ఓ పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆరోగ్యానికి వ్యాయామంతోపాటు ఆనందం అవసరమనే ఉద్దేశంతో కుటుంబ సమేతంగా సరదాగా గడిపినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వంచనగిరి సొసైటీ కార్యదర్శి సస్పెన్షన్

గీసుగొండ, జూలై 28: వంచనగిరి సొసైటీ కార్యదర్శి బాషబోయిన మురళి, మొగిలిచెర్ల సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ రాకేశ్‌ను సస్పెండ్ చేస్తూ డీసీవో సంజీవరెడ్డి ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది రైతులకు రుణాల మంజూరులో అవకతవకలకు పాల్పడినట్లు విచారణలో తేలడంతో వీరిని సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పాకాల నీటిమట్టం 25.6 అడుగులు

ఖానాపురం, జూలై 28: భారీ వర్షాలకు పాకాల సరస్సు నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 25.6అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి వరద వస్తుండడంతో నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పాకాల సరస్సులోకి వానకాలం సాగుకు సరిపడా నీరు చేరింది. ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో నిండి మత్తడి పోసే అవకాశం ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. ఇప్పటికే పాకాల ఆయకట్టులో వరినాట్లు జోరుగా సాగుతున్నాయి.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని

సాయిప్రియ

సంగెం, జూలై 28: ఉన్నత పాఠశాలల సైన్స్‌ఫేర్‌లో పాల్గొనేందుకు స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎలుకుర్తి సాయిప్రియ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ముజబుర్ రహమాన్ తెలిపారు. ఈనెల 30న ఏసీఈఆర్‌టీ హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో బాలిక పాల్గొంటుందన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు సన్మానం

కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సీఐ రామకృష్ణ

మట్టెవాడ, జూలై 28: బదిలీపై వెళ్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఆదివారం మట్టెవాడ సీఐ రామకృష్ణ సన్మానించారు. మట్టెవాడ ట్రాఫిక్ పరిధిలో ఆరుగురు కానిస్టేబుళ్లు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ వారికి శాలువాలు కప్పి సత్కరించారు. ఎక్కడ విధులు నిర్వర్తించినా ఉత్తమ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నల్లబెల్లం, పటిక పట్టివేత

పర్వతగిరి, జూలై 28: అన్నారం షరీఫ్ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల నల్లబెల్లం, 15 కిలోల పట్టికను స్వాధీనం చేసుకొని వాహనాన్ని ఆదివారం సీజ్ చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. బెల్లం, పటిక విలువ సుమారు రూ. 2.02 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

కరీమాబాద్, జూలై 28: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తాటేటి వెంకట్‌గౌడ్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం 41వ డివిజన్‌లో అధ్యక్షుడు కర్నె వాసుదేవ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అమలు చేయడంలో విఫలమవుతున్నదని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో కర్నె రవీందర్, గందె గోపి, సుదర్శన్, శివకృష్ణ పాల్గొన్నారు. అలాగే, 42వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

మన్సూర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

రాయపర్తి, జూలై 28: మండలకేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సెంట్రింగ్ మేస్త్రీ మహ్మద్ మన్సూర్ కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. యాదవకాలనీలో ఇటీవల మృతిచెందిన చందు కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, గారె నర్సయ్య ఎండీ నయీం, సూస మధు, చెవ్వ కాశీనాథం, ముద్రబోయిన సుధాకర్, ఉబ్బని సింహాద్రి, మధు, ఉప్పలయ్య ఉన్నారు.

'ప్లెక్సీ వివాదంతో సంబంధం లేదు'

వరంగల్ చౌరస్తా, జూలై 28: ఎంజీఎం సిబ్బంది పేరుతో పరిపాలనాధికారి బదిలీపై హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన ప్లెక్సీతో తమకు సంబంధం లేదని ఎంజీఎం నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆదివారం ప్రకటించింది. ఎంజీఎంలో విధులు నిర్వర్తిస్తున్న అన్ని విభాగాలను కలుపుతూ ప్లెక్సీ ఏర్పాటు చేయడాన్ని అసోసియేషన్ ప్రతినిధి హెడ్ నర్సింగ్ ఆఫీసర్ యాకమ్మ ఖండించారు. గుర్తుతెలియని వ్యక్తులు చే